# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 24 అక్టోబరు, 2025 | పేజీలు : 08


## రక్తదానంతో మరో ముగ్గురి ప్రాణాలు కాపాడొచ్చు


2 లో

### మెదక్ నియోజకవర్గ అభివృద్ధితో

# కొత్త యుగం ప్రారంభం



ప్రజాపక్షం/నిజాంపేట్

మెదక్ నియోజకవర్గం చరిత్రలో ఎన్నడూ లేనంత వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ మార్పుకు ప్రధాన కారణం డా॥ మైనంపల్లి రోహిత్, మన మెదక్ ఎమ్మెల్యే ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి మెదక్ ప్రజల మనసులను గెలుచుకుందనీ చెప్పొచ్చు. ఎన్నికైన నాటి నుంచి డా॥ మైనాంపల్లి రోహిత్ రావు వివిధ శాఖల మంత్రులకు లేఖలు రాసి, మెదక్ అభివృద్ధి కోసం అనేక ప్రాజెక్టులను సాధించిన కొరకు ముందుకు తీసుకెళ్తున్నారు. ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలు 1.మెదక్, రామాయంపేట బస్ స్టేషన్ల ఆధునీక



రణ: బస్ స్టేషన్‌ల పునర్నిర్మాణం, డిపోలు, గ్యారేజీలు, తాగునీరు, మరుగుదొడ్లు, బోర్‌వెల్ సదుపాయాలు వంటి అనేక సేవలను మెరుగుపరచే విధంగా పనులు ప్రారంభమయ్యాయి. 2. కొత్త బస్ షెల్టర్ల నిర్మాణం: బోద్మటపల్లి, వెల్‌కమ్ బోర్డు (నర్సాపూర్ చౌరస్తా), మెదక్, యేడుపాయల కమాన్ ప్రాంతాల్లో బస్ షెల్టర్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నారని పలువురు పార్టీ నాయకులు తెలిపారు. 3. రోడ్ల అభివృద్ధి హైబ్రిడ్ అన్యుటీ మోడల్ (HAM) దశ 1లో: ప్రతి గ్రామ పంచాయతీని మండల, జిల్లా కేంద్రాలతో కలిపే రోడ్ల నిర్మాణం కోసం ప్రణాళికలు రూపొందించారు. దారుల పరిస్థితి మెరుగుపడి ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది. 4.ఎడుపాయల వన దుర్గాభవాని అమ్మవారి దేవస్థాన పునరుద్ధరణ: సింగూర్ జలాశయం వరదల వల్ల దేవాలయం తీవ్ర నష్టం చవిచూసింది. సుమారు 1.5 కోట్లు నష్టం వాటిల్లినందున దానిని పర్యావరణ విపత్తుగా పరిగణించి నిధులు మంజూరు చేయాలని రోహిత్ రావు విజ్ఞప్తి చేసినట్లు విశ్వసనీయ సమాచారం . ఇది తెలంగాణ ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడే గొప్ప ప్రయత్నం. డా॥ మైనాంపల్లి రోహిత్ రావు నాయకత్వంలో మెదక్ నియోజకవర్గంలో ఎన్నడూ లేనంత వేగంగా అభివృద్ధి పనులు సాగుతున్నాయి. ప్రజల జీవితాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజల తరఫున మేమందరం ఆయన సేవాభావం, కట్టుబాటు నిబద్ధతకు కృతజ్ఞతలు తెలుపుతున్నామనీ నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయి

### ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/కంది:** క్రీడలు యువతలో క్రమశిక్షణ జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అన్నారు. కంది మండలం ఇంద్రకరణ గ్రామ శివారులోని క్రికెట్ మైదానంలో ఘనంగా జరిగిన అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం నాడు జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ హాజరయ్యారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న అన్ని జట్ల ఆటతీరును అభినందిస్తూ విజేత ,రన్నర్‌జట్లకు టోఫ్రీలు ,మెడల్స్ నగదు బహుమతులు అందజేశారు. మొదటి స్థానంలో ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన గేమ్ చేంజర్ టీం విజేతలుగా నిలిచారు. వారికి రూ 33 వేల నగదు ట్రోపి అందజేశారు. రన్నర్‌ఫ్‌గా ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన అంబేద్కర్ టీం నిలిచింది. వారికి రూ. 22వేల నగదు ట్రోపి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతాప్రభాకర్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ జట్టు స్ఫూర్తి ,ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని తెలిపారు. యువత తమ ప్రతిభను చూపేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు వేదికగా నిలుస్తాయని,క్రీడలను ప్రొత్సహించేందుకు ఎల్లప్పుడు ముందు ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా విజేత జట్టుకు ట్రోపి అందజేయడంతో క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు. టోర్నమెంట్ విజయవంతం కావడంలో నిర్వాహకులు కృషి చేయడాన్ని ఎమ్మెల్యే ప్రశంసించారు.

# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాదద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన అధికారుల సమీక్షాసమావేశంలో ఎమ్మెల్యే మురళి నాయక్ కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సుమారు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 36 మంది లబ్ధిదారులకు రూ.3.600.576 విలువగల కల్యాణ లక్ష్మి షాదిముబారక్ చెక్కులను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పంపిణి చేయడం జరిగింది.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు కట్న కానుకగా పెంచిన తల్లిదండ్రులకు భారంగా ఉండోద్దని కల్యాణలక్ష్మి పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో తహశిల్దార్ నాగభవాణి ఎంపిడివో సత్యనారాయణ నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి మాదవపెద్ది రమేష్‌చందర్ రెడ్డి చిట్టె వెంకన్న కోమ్మాలునాయక్ బీరం శ్రీపాల్‌రెడ్డి ఓర్సు రాజేందర్ చంటి స్వామి సతీష్‌రావు యాకయ్య వీరస్వామి తదితరులు పాల్గోన్నారు.



### పోలీసుల త్యాగాలు విద్యార్థులకు

# స్ఫూర్తిదాయకం


2 లో

# పోలీసుల త్యాగాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే





**ప్రజాపక్షం/భూపాలపల్లి :** పోలీసు అమరవీరుల త్యాగనిరీతిని స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, చట్టాన్ని గౌరవిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సైబర్ నేరాల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే విద్యార్థులకు సూచించారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.జిల్లాలోని 7 పాఠశాలల నుండి సుమారు 500 మంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. కిరణ్ ఖరే విద్యార్థులకు ఆయుధాలు, పోలీస్ చట్టాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యం, ఫింగర్ ప్రింట్ పరికరాలు, ట్రాఫిక్ సేఫ్టీ, సైబర్ భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పించి మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో ఏకే47, ఎస్ఎల్ఆర్, కార్బైన్, 9 ఎంఎం పిస్టల్, బీడీ టీమ్, క్లూస్ టీమ్, షీ టీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాలు, ట్రాఫిక్ కిట్లు, స్పీడ్ లేజర్ గన్, డాగ్ స్క్వాడ్, సైబర్ క్రైమ్, డ్రగ్స్ నిరోధక పరికరాలు వంటి ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. పోలీసు అధికా రులు వారికి పోలీస్ విధులు, సైబర్ నేరాలు, గంజాయి వాడకం వల్ల కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నియమాలు, భరోసా, షీ టీమ్, సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్ విభాగం, డాగ్ స్క్వాడ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఎలా ఇవ్వాలి, విచారణ ప్రక్రియ ఎలా కొనసాగుతుందనే విషయాలను కూడా వివరించారు. కొన్ని సాంకేతిక పరికరాల వినియోగాన్ని విద్యార్థులకు ప్రాక్టికల్ డెమో రూపంలో చూపించారు. డయల్ 100 విధానం, కాల్ అందిన వెంటనే పోలీసులు ఎలా స్పందిస్తారో వివరించడంతో పాటు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు, డయల్ 100, సైబర్ నేర ఫిర్యాదు నంబర్ 1930, గంజాయి/డ్రగ్స్ ప్రమాదాలు వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, అధ్యాపక బృందం, పాల్గొ న్నారు.

## రక్తదానంతో మరో ముగ్గురి ప్రాణాలు కాపాడొచ్చు

వరంగల్ పోలీస్ సిపి సన్ ప్రీత్ సింగ్



**ప్రజాపక్షం/హనుమకొండ :** రక్త దానం చేయడం ద్వారా మరో ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడగలమని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ సీపీ సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వీరికి సీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లను అందజేశారు.అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలకు అభినందనలు, శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలక సభ్యుడు ఈవి శ్రీనివాస్ తో పాటు డాక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ రైతు వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన తేదిన తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. సరిపడా గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలని, టార్పాలిన్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, టెంట్లు, మరుగుదొడ్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సంబంధిత అధికారులు తనిఖీ చేపట్టాలని, ఏఈఓలు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేయాలని, ప్రతీ కేంద్రంలో సరిపడా కార్మికులు ఉండాలని, కేంద్రాల ఇన్‌చార్జీలు తమ కేంద్రాన్ని వదిలి వెళ్లకూడదని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏఓ రామనర్సయ్య, ఎస్ఐ ఉపేందర్, సీఈఓ మురళి, డీటీ, ఆర్ఐ, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో మెరుగైన సేవలు



**ప్రజాపక్షం/ తొర్రూరు :** అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులు, బాలింతలు, గర్బిణీలకు మెరుగైన సేవలు అందించాలని సీడీపీఓ కె.కమలాదేవి అన్నారు. మండలంలోని కిష్టాపురం, మాటేడు, పోలెపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్లను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులు, వంటలు, కోడిగుడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న రాగి జావా, పల్లిపల్లి, నువ్వుల లడ్డు, జొన్న లడ్డు, చిరుధాన్యాలతో లడ్డు, బెల్లంతో తయారు చేసిన పరమాన్నం, పుట్నాలు, వేరుశనగ పల్లీల పొడి, మునగాకు కారం పొడి, పోషక విలువల గల ఆహార పదార్థాలు ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందించే పోషకాహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యల సమ్మయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యల సమ్మయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య అన్నారు. కన్నాయిగూడెం మండల కేంద్రం ఎస్‌సి కాలనీలో చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమ్మయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు విషయాన్ని మంత్రి సీతక్క తనయుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్యకు ఫోన్ ద్వారా తెలుపగా ఫోన్‌లో సూర్య సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాన్ని అండగా ఉంటానని భరోసా కల్పించారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, మండల ఇన్‌చార్జి జాడి రాంబాబులు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 50కేజీల బియ్యం, కూరగాయలు అందిచారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, కన్నాయిగూడెం గ్రామ కమిటీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గోరక్షకులపై దాడి చేయడం హేయమైన చర్య

బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్



**ప్రజాపక్షం/ములుగు:** గోరక్షకులపై దాడి చేసిన ఎంఐఎం నాయకుడు, అతనికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ దాడి హేయమైన చర్య అని బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు పిలుపు మేరకు గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నేనావత్ రవి నాయక్ డిజిపి కార్యాలయ వద్ద నిరసనకు వచ్చిన బిజెపి నాయకులను, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ అరెస్టును ఖండిస్తూ కొత్త సురేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నియంతృత్వ నియంత కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను ఖండించారు. మతోన్మాద అల్లర్లను ప్రేరేపిస్తూ, హిందువులను అణిచివేయాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. గోవులను తరలిస్తుండగా ఘట్‌కేసర్ వద్ద అడ్డుకున్న సోను సింగ్‌ను ఇబ్రహీం అనే వ్యక్తి మరక తుపాకీతో కాల్చడంతో తీవ్రంగా గాయపడి సికింద్రబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గోవులను తరలించే వారు ఎక్కువయన్నారు. కాంగ్రెస్ పార్టీ సిఎం రేవంత్ రెడ్డి ప్రతి జిల్లాకు గోవులను సంరక్షించడానికి ఎకరం భూమిని కేటాయిస్తానని చెప్పిన సిఎం రేవంత్ రెడ్డి దొంగ మాటలతో దొంగ హామీలతో గుంట భూమి కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ ఉందన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు గ్రామపంచాయతీ పరిదిలోని చంద్రుగూడెం గ్రామానికి చెందిన తవ్వల పాపయ్య ఇటీవల అనోరోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కోమ్మాలునాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి కలిసి ఆ కుంటుంబాన్ని పరామర్శించి 50కిలోల బియ్యాన్ని అందించారు. ఈసందర్బంగా కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా మండల నాయకలు చంటి స్వామి శివరాత్రి సంపత్ ఎండి రసూల్ పోన్నం వెంకన్న సూర శ్రీను ఓర్సు రాజేందర్ చాంద్ పాష వల్లపు నాగరాజు చప్పట్ల రాము ఉపేందర్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రజల మౌలిక వసతులపై ప్రభుత్వ అధికారులు దృష్టి

మండల స్థాయి అధికారులతో ఎమ్మెల్యే మురళి నాయక్ సమీక్షా సమావేశం





**ప్రజాపక్షం/గూడూరు:** ప్రభుత్వ అధికారులు ప్రజల మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గూడూరు మండల కేం ద్రంలో అభివృద్ధికి అధికారులు బాధ్యతగా పనిచేయాల ని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని అ న్నారు. ప్రధానంగా త్రాగునీరు పారిశుధ్యం వైద్యం వ్యవసాయం జాతీయ గ్రామాణ ఉపాధి హామీ పథకం గృహ నిర్మాణం పౌరసరపారాల రెవిన్యూ ప్రాథమిక వి ద్య విద్యుత్ డిఆర్డిఏ స్త్రీ శిశు సంక్షేమ రోడ్లు భవనాల శా ఖ తదితర శాఖలపై ఆయన అధికారులతో చర్చించా రు. ఈసందర్బంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప నులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తహశిల్దార్ నాగభవాణి ఎంపిడివో సత్యనారాయణ నెక్కోండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

## బోనస్ చెల్లించకుంటే కొనుగోలు కేంద్రాలతో రైతులతో కలిసి అడ్డుకుంటాం

**ప్రజాపక్షం/ఖానాపూర్:**గత యాసంగి సీజన్‌లో రైతులు పండించిన సన్నరకంకు ప్రభుత్వం బోనస్ ప్రకటించినప్పటికి ఆరు నెలల కాలం దాటినా కూడా రైతులకు బోనస్ అందించకుండా దాటవేస్తుందని ప్ర భుత్వం స్థానిక ఎంఎల్‌ఏ వెంటనే స్పందించి రైతులు పండించిన ధాన్యానికి బోనస్ వేయకుంటే ఎంఎల్‌ఏ ప్రారంభించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి అడ్డుకుంటామని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి ప్రకాష్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం బోనస్ వేస్తుందని నమ్మకంతో ఎక్కువ పెట్టుబడి అయిన తక్కువ దిగుబడి వచ్చే సన్నధాన్యాన్ని సాగుచేస్తే అకాల వర్షాలు తుఫానులతో పూర్తి పంట నష్టపోయిన ప్రభుత్వం బోనస్ వేస్తుందని నమ్మకంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులందరూ ధాన్యాన్ని విక్రయిస్తే కోతలు కటింగ్ పేరుతో క్వింటాల్‌కు ఐదు కిలోల పైగా కట్ చేసి మిల్లర్లు, అధికార పార్టీ నాయకులు దోచుకున్నారే తప్పా రైతులకు అందాల్సిన బోనస్ అందించకుండా ప్రభుత్వం దాట వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోతే పరిహారం అందించాల్సిన ఎంఎల్‌ఏ అడ్రస్ లేకుండా పోయాడని కనీసం ప్రభుత్వంతో మాట్లాడి రైతు పండించిన ధాన్యానికైనా బోనస్ అందించాల్సిన నాయకుడు అసెంబ్లీలో అడుగు పెట్టడమే లేదని ఇది నర్సంపేట ప్రజల ధౌర్భగ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు బోనస్ అందించకుంటే స్థానిక సంస్థల ఎన్నికలలో రైతులు ప్రజలు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో తిరగనీయకుండా బహిరంగంగా వారిని బహిష్కరించాలని రైతులకు, మహిళలకు, యువతకు పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపిపి



**ప్రజాపక్షం/ఖానాపూర్:**మండలంలోకొత్తూరు గ్రామంలోని బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లాడి కొమ్మాలు మరణించగా ఆయన దశదినకర్మకు మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జాటోతు బాలు, జాటోత్ సదర్ లాల్, రమేష్, శ్రీనివాస్ గౌడ్, బూస కుమారస్వామి, బైటి కుమారస్వామి, మజ్జిగ కుమార్, మజ్జిగ యాకయ్య, వనం బిక్షపతి, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా పేరు నిలబెట్టాలి

### బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ ప్రతాప్‌రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు మహబూబాబాద్ జిల్లా పేరు నిలబెట్టాలని బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరి ముల్లంగి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఎస్‌జిఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్14, అండర్17 బాలబాలికల సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ బాస్కెట్‌బాల్ క్రీడకు పుట్టినిల్లని ఎంతో మంది క్రీడాకారులు ఈ ప్రాంతం నుంచి జాతీయ స్థాయికి ఎదిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రటరి గండి సత్యానారాయణ, మాజీ వైస్ ఎంపిపి ఎల్ది మల్లయ్య, బాస్కెట్‌బాల్ కోచ్ వెలిశాల కుమారస్వామి, ఫిజికల్ డైరెక్టర్లు పిల్లి కాశీనాథ్, పిల్లి కమల్‌కిషోర్, మాదవపెద్ది శశివర్ధన్‌రెడ్డి, ములుగు సెక్రటరి వేణు, అసోసియేషన్ బాధ్యులు చంద్రన్న, మొగిలి ప్రసాద్‌రెడ్డి, వంగ రవి,రిటైర్డ్ పిడి పద్మావతి, సునీత, అనిల్, సురేష్, మోహన్, సునీల్, సందీప్, లలిత పాల్గొన్నారు.

# రైతుల బాధలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రైతుల బాధలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీజేపి మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలో రైతు సమస్యలపైన జిల్లా కార్యవర్గ సభ్యులు తౌటి సురేష్ గౌడ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటుచేయగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కారణం అయిన రైతులను పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. రైతులకు ఇస్తామన్న బోనస్‌లను ఇప్పటికి చెల్లించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుల జీవితాలలో వెలుగులు వస్తాయని ఆశించిన రైతులు కన్నీరు కారుస్తున్నారన్నారు. అబద్దాల పునాదుల మీద ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలతో పతనం వైపు వెళ్లడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రామరాజు గౌడ్, నాయకులు రమేష్, రవి, యాదగిరి పాల్గొన్నారు.

# ట్రస్మా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా రమేశ్‌గౌడ్



**ప్రజాపక్షం/తొర్రూరు :** ట్రస్మా ఆర్గనైజింగ్ మహబూబాబాద్ జిల్లా సెక్రటరీగా తాళ్లపల్లి రమేశ్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షులు యాకాంతంగౌడ్ తెలిపారు. గతంలో రమేశ్‌గౌడ్ చేసిన సేవలను గుర్తించి ట్రస్మా సమావేశంలో జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రమేశ్ ప్రస్తుతం వికాస్ ఉన్నత పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్‌గా పని చేస్తూ ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు ట్రస్మా జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని సేవలు అందిస్తానని తెలిపారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన రమేశ్‌ను గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్, నాయకులు రాయిపెల్లి యాకయ్య, దీకొండ శ్రీనివాస్, జలగం శ్రీనివాస్, బాలగాని నర్సయ్య, కొండం వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి, రవీంద్రనాథ్‌లు అభినందించారు.

# కాళేశ్వరం పోలీసుల ఆధ్వర్యంలో 25న 2కె రన్

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసు అమర వీరుల స్మారకార్థం ఈ నెల 25న ఉదయం 5 గంటలకు 2కె రన్ నిర్వహించనున్నట్లు కాళేశ్వరం ఎస్‌ఐ తమాషా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కాళేశ్వరం పరిధిలోని యువతి, యువకులు 2కె రన్ లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోలీసుల ఆధ్వర్యంలో 25న 2కె రన్ 2కె రన్ లో విజేతలుగా నిలిచిన వారికి తగిన పురస్కారం అందించనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పోస్టులు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆఉపత్రిలో ప్రొఫెసర్స్ (04) పోస్టులు, అసోసియేట్ ప్రొఫెసర్స్ (13) పోస్టులు కాంట్రాక్ట్ బేసిస్, సీనియర్ రెసిడెంట్ (23) పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. చంపక్‌హిల్స్‌లోని ఎంసీహెచ్‌లో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. వాక్ ఇన్ ఇంటర్వ్యూ కూడా నిర్వహించబడుతుందన్నారు. కావున అర్హులు ఇంటర్వ్యూకు అర్హత సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి




**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సిరెడ్డి అన్రాను. గురువారం మండల కాంగ్రెస్ పార్టి కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సోషల్ మీడియా సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని రాయపర్తి మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్లకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆమె మట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా నాయకులందరు కలిసికట్టుగా పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్నికలు ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, మండల సోషల్ కో ఆర్డినేటర్ ప్రదీప్, అన్ని గ్రామాల కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యానాథ్

ప్రజాపక్షం/బచ్చన్నపేట: జనగామ నియోకవర్గంలోని నర్మెట మండలంలోని మచ్చుపహాడ్ గ్రామానికి చెందిన కొమురవెల్లి మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి భౌతిక దేహానికి గురువారం కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ నివాళులు అర్పించారు. అనంతరం విద్యానాథ్ మాట్లాడుతూ కుమారస్వామి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని, వారి సేవలను కొనియాడారు. వారి వెంట నాయకులు మాసపేట రవీందర్ రెడ్డి, గుర్రపు బాలరాజు, తదితరులున్నారు.

## కుమారస్వామిగౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి కుమారస్వామిగౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని మచ్చుపహాడ్ గ్రామంలో కుమారస్వామిగౌడ్ అంత్యక్రియల కార్యక్రమంలో కొమ్మూరి పాల్గొని ఆయన పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి వెంట జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు, నాయకులున్నారు.

# ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ నిరంతర అభివృద్ధి

### నగరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్:**ఆర్థిక ఇబ్బందులు నెలకొన్నప్పటికీ సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం వాటిని అధిగమిస్తూ ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి పనులను నిరంతర ప్రక్రియగా చేపడుతోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, శాసనమండలి సభ్యులు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. నగరంలోని వివిధ డివిజన్లలో అర్బన్ ఎమ్మెల్యేల ధన్‌పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి తదితరుతలో కలిసి అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపనలు చేశారు. గౌతంనగర్‌లో రూ.3.46 కోట్లతో చేపట్టనున్న స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ, సీసీ డ్రైన్స్, ఆర్‌సీసీ స్లాబ్ కల్వర్టుల నిర్మాణాలకు ఎల్లమ్మగుట్ట అమ్మ వెంచర్‌లో రూ. కోటి 19 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, న్యాల్‌కల్ రోడ్డులో రూ.3.43 కోట్లతో వరద నీటి కాలువలు, బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మాలపల్లిలో రూ.37 లక్షలతో ఉర్దూ మీడియం కళాశాల మరమ్మతు పనులకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ శంకుస్థాపనలు చేసి మాట్లాడారు. ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో కోట్లది రూపాయల నిధులను వెచ్చిస్తూ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా విస్తరణ వంటి అభివృద్ధి పనులను చేయిస్తున్నామన్నారు. జిల్లాను పారిశ్రామికంగా, వ్యవసాయం, విద్యా, వైద్య రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కలిసికట్టుగా కృషి చేస్తున్నామని తెలిపారు. నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. నగరంలో మంజూరైన పనులే ఇందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశవేణు, మానాల మోహన్‌రెడ్డి, గంగాధర్, రాజిరెడ్డి, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం బోనస్ డబ్బులను రైతులకు చెల్లించాలి

**ప్రజాపక్షం/నర్సంపేట:** రైతాంగం ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్న వరి పంటలకు కనీస మద్దతు ధర అమలయ్యే విధంగా ముందస్తు ప్రణాళికతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వమని, రైతు రాజ్యాన్ని తెస్తామని గొప్పలు చెప్తూ ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, యాసంగి సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు రూ. 500ల బోనస్ అమ్మిన వెంటనే చెల్లిస్తామని చెప్పి రాష్ట్రంలో 23 లక్షల 36 వేల టన్నుల క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా తీసుకొని రైతులకు ఇవ్వాల్సిన రూ. 1168 కోట్లు రూపాయల బోనసును నాలుగు నెలలైనా జమ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. అధిక వర్షాలతో యూరియా కొరతతో ప్రస్తుత వానాకాలం సీజన్లో రైతులు మొక్కజొన్న వరి పత్తి పంటలు వేసిన దిగుబడి తగ్గి పంటలు చేతికి వస్తున్న దశలో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్రంలోనే మొక్కజొన్నలు ముందుగా చేతికి అందే వరంగల్ జిల్లాలో రైతులు ఇప్పటికే నూటికి 70 శాతం మంది దళారులకు వ్యాపారులకు మద్దతు ధర కన్నా క్వింటాకు ఐదు వందల నుంచి 600 రూపాయల వరకు తక్కువకు అమ్ముకొని తీవ్రంగా దోపిడికి గురయ్యారని, మొక్కజొన్నలన్నీ దళారులు కొన్న తర్వాత ఇప్పుడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తెరవడం ఎవరి కోసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు వ్యవసాయ పంటల కొనుగోలు ప్రణాళిక లేకపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వరి కొనుగోలు



అలాగే యాసంగి వరి ధాన్యం అమ్మిన రైతులకు తక్షణమే బోనస్ డబ్బులను విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు అందుకోసం ఈనెల 25న వరంగల్ చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం, యూపీఎన్ఎం జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, కలకొట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా మురళి జన్మదిన వేడుకలు





**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** వరంగల్ నగరంలోని 40వ డివిజన్లో మాజీ ఎంఎల్సి కొండా మురళి జన్మదిన వేడుకలు మాజీ కార్పొరేటర్, మాజీ కోఆప్షన్ మెంబర్ బత్తిని వసుంధర, కాంగ్రెస్ యువ నాయకులు బత్తిని అఖిల్‌ల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన గోపాల నవీన్ రాజ్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి పండ్లు, స్వీట్లు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కొండా మురళీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మీసాల ప్రకాష్, గోనె రాంప్రసాద్, డివిజన్ అధ్యక్షులు అక్తర్, కాంగ్రెస్ నాయకులు దాసి రాందేవ్, కోదాటి అనిల్, బత్తిని శ్యాం, బత్తిని నవీన్, భైరగోని మనోహర్, ఆవునూరి ఆనంద్, ఆవునూరి రాము, వంగరి సురేష్, మాచర్ల సాయిచంద్, కటుకూరి రాజేష్, భైరగోని ఓంకార్, దేవేందర్, నాగరాజు, సంధ్య, రజిత, కొండమీది రమేష్, సత్యవతి, పాల కుమారస్వామి, మంద మహేష్, పాల శివ, హసన్, లక్ష్మి నారాయణ, రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కొమ్ముక రవి

**ప్రజాపక్షం/నర్సంపేట:** ప్రభుత్వం విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముక రవి అన్నారు. పిడిఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర నాల్గోవ మహసభలను విజయవంతం చేయాలని కోరుతూ నర్సంపేట పట్టణంలో భద్రకాళి ఒకేషనల్ కళాశాలలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1972లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అరాచకాలకు, ర్యాగింగ్, కుల వివక్షతకు వ్యతిరేకంగా నిలిచి పోరాడి, ఉస్మానియా ఆసుపత్రిలో అరుణతార జార్జిరెడ్డి, తన మిత్ర బృందంతో ఏర్పడిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. శాస్త్రీయ విద్యా సాధనకై, సమసమాజ స్థాపనకై కదులుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతూ అనేకమంది విద్యార్థులు తమ ప్రాణాలను ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం కొరకు త్యాగం చేశారన్నారు. వారి త్యాగంతో ఎరుపెక్కిన బిగిపిడికిలి జెండా నేటికీ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తూనే ఉందన్నారు. ఈ క్రమంలోనే గత ఉద్యమాల సమీక్షకై, నూతన కర్తవ్యాలకై రాష్ట్ర మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీలలో రాష్ట్ర నాలుగవ మహాసభలను నిర్వహించడం సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేవంత్, ప్రశాంత్, రాకేష్, రమేష్, గణేష్, సందీప్, రజిత, రాధిక, రాజా తదితరులు పాల్గొన్నారు.

# బిహార్ కార్మికులతో పనులు చేయించుకోవాలనే ఆలోచనను విరమించుకోవాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట డివిజన్‌లో ఎసిసి, అంబుజా, సంరక్ష సిమెంట్ కంపెనీల డీలర్ సాగర్ ప్రస్తుతం పనిచేయుచున్న హమాలీ కార్మికులను తొలగించి, బీహార్ కార్మికుల ద్వారా హమాలీ పనులు చేయించుకోవాలనే ఆలోచనను విరమించుకోవాలని ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బోత్ర ఆనంద్‌లు డిమాండ్ చేశారు.నర్సంపేట పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట డివిజన్‌లో ఎసిసి, అంబుజా, సంరక్ష సిమెంట్ కంపెనీల డీలర్ శ్రీనివాసు వద్ద నర్సంపేట పట్టణానికి చెందిన మెరుగు జనార్ధన్ హమాలీ పెద్దమనిషి ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరములుగా హమాలీ పనులు చేస్తున్నారు. గత పది రోజుల క్రితం కంపెనీల యాజమాన్యం శ్రీనివాసు డీలర్‌ను తొలగించి నూతనముగా వరంగల్ పట్టణానికి చెందిన సాగర్ అనే వ్యక్తికి నర్సంపేట డివిజన్ డిలర్‌షిఫ్ ఇవ్వటం జరిగిందని, సాగర్ డీలర్ షిప్ తీసుకున్నా అనంతరం గత ఏడు సంవత్సరములుగా పనిచేయుచున్న బాలాజీ గోదాము లీజును రద్దు చేసుకొని, నూతన గోదాం మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని తోట కిరణ్ కుమార్ గోదామును లీజుకు తీసుకున్నారు



న్నారు. ఈనెల 22నుండి పాత హమాలీలు మా వద్ద పనిచేయటానికి వీలు లేదని చెబుతూ, బీహార్ హమాలి కార్మికుల ద్వారా పనులు చేసుకొనుటకు ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. దీంతో కార్మికులకు ఉపాధి కొల్పోయే ప్రమాదం ఉందని, ఉన్నతాధికారులు స్పందించి హమాలీ కార్మికులకు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు (న్యూ) అనుబంధ హమాలీ కార్మిక సంఘం జిల్లా నాయకులు హమాలీ కూట్ పెద్దమనిషి మెరుగు జనార్ధన్, ఇప్ప బాబు, కుమారస్వామి, నర్సింగం, యాకయ్య, మల్లేష్, నర్సయ్య, గట్టయ్య, బద్రు, శ్రీనివాస్, సోమయ్య, శ్రావణ్, రాజు, రాజేందర్, రణధీర్, ఐలయ్య, సదయ్య, నర్సింగ్గం, మధు, సతీష్, రమేష్, అశోక్, చీర రవి, సుమన్, కృష్ణ, కుమార్, రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# 26న జరిగే రైతు సదస్సు, మెగా హెల్త్ క్యాంప్‌లను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఈ నెల 26న హనుమకొండ హంటర్ రోడ్డులోని ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో నిర్వహించే రైతు సదస్సు, మెగా హెల్త్ క్యాంప్‌ను విజయవంతం చేయాలని మండల వెలమ బాధ్యులు తక్కళ్ళపల్లి బాబురావు, పల్లెల్ల సోమేశ్వర్‌రావులు తెలిపారు. ఈ సందర్భంగా మండల వెలమ బాధ్యులు మాట్లాడుతూ ఈ నెల 26న ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించే రైతు సదస్సు, మెగా హెల్త్ క్యాంప్ గురించి ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు తక్కళ్ళపల్లి రవీందర్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని ధర్మరావుపేట, బుధరావుపేట, ఖానాపురం, రంగాపురం గ్రామంలోని వెలమ సంఘం అధ్యక్షులు బాధ్యులు బంధువులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ నెల 26న ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించే రైతు సదస్సు, మెగా హెల్త్ క్యాంప్‌ను అధిక సంఖ్యలో వెలమలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వెలమ సంఘం అధ్యక్షులు, డివిజన్ ఉపాధ్యక్షులు నడిపెల్లి రాజేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుదాం

**ప్రజాపక్షం/నర్సంపేట:** సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుదామని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం (జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. నవంబర్ 9న నర్సంపేట పట్టణంలో పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో జరుగు గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా మూడో మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ గురువారం నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో జిఎంపిఎస్ మండల అధ్యక్షులు రాజులపాటి సూరయ్య అధ్యక్షతన కరపత్రాలను ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గొల్లకురుమల సమస్యల పరిష్కరణకై ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల్లో గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, వృత్తి రీత్యా గొల్లకురుమలు మూగజీవాల మేపుటకు వెళ్ళినప్పుడు విష పురుగుల వల్ల, వివిధ రూపాల్లో చనిపోతున్నారని, చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబానికి పదిలక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను



భర్తీ చేసి, మూగజీవాలకు ఎల్లవేళలా వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ మహాసభ జయప్రదంకై గొల్లకురుమలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కుండే లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్, జక్క రవి, మండల కార్యదర్శి రాజు, మండల ఉపాధ్యక్షులు పైడిపల్లి కొమురయ్య, గజ్జి కుమారి, సహాయ కార్యదర్శి తోటకూరి ఐలయ్య, కర్జన శ్రీను, గంద్రకోట అనిల్, స్వామి, తదితరులుపాల్గొన్నారు

# కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన యజమాని

**ప్రజా పక్షం/నెక్కొండ:** చల్లా గోదాములో 7వ టోలి కార్మికుడు సూరినేని గోవర్ధన్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపపోయిన విషయం తెలుసుకున్న గోదాముల యజమాని చల్లా శ్రీనివాస్‌రెడ్డి వెంటనే ముందుకొచ్చి రూ. 50 వేలు ఆర్థిక సాయాన్ని మృతుని భార్య వజనకు అందచేశారు. ఈ సందర్భంగా చల్లా శ్రీనివాస్‌రెడ్డి సాయాన్ని కార్మికులంతా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గోదాం మొఖదం మందాటి శ్రీనివాస్, టోలి పెద్ద మనుషులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# పోలీసులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం బాగు

ఎస్‌పి పరితోష్ పంకజ్

ప్రజాపక్షం/ సంగారెడ్డి :పోలీసులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజ ఆరోగ్యంగా ఉంటుందని, జిల్లా పోలీసుల సంక్షేమానికి మరిన్ని హెల్త్‌క్యాంపులు నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. గురువారం సమగ్ర ఆరోగ్య శిబిరం ముగింపు కార్యక్రమంలో బాగాంగా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం ఏదో ఒక రకమైన విధుల్లో నిమగ్నమయ్యే పోలీసులకు సమయానికి భోజనం , విశ్రాంతి లేకపోవడం, శారీరక ,మానసిక భారం వంటి సమస్యలు సిబ్బంది ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయని ఈ నేపథ్యంలో పోలీస్ సిబ్బంది ,వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ అత్యంత ముఖ్యమని జిల్లా పోలీసు శాఖ ,ఐ.యం.ఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ) ఆధ్వర్యంలో కాంప్రెహెన్సివ్ హెల్త్ క్యాంప్ (సమగ్ర ఆరోగ్య శిబిరం) ను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా పోలీసుల సంక్షేమానికై జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. ఈ హెల్త్ క్యాంపు ద్వారా 40 సంవత్సరాల వయసు పై బడిన పోలీసులు వారి కుటుంబ సభ్యులు మొత్తం 1155 మంది ఈ సమగ్ర ఆరోగ్య శిబిరం సేవలను వినియోగించుకోవడం జరిగిందని అన్నారు. ఈ క్యాంపు ద్వారా సిబ్బందికి ప్రత్యేక మెయింటెన్ చేయడం జరుగుతుందని జిల్లా పోలీసుల సంక్షేమానికై కట్టుబడి ఉన్నామని మును ముందు కూడా ఇలాంటి హెల్త్ క్యాంపులను నిర్వహిస్తూ సిబ్బంది సంక్షేమానికి తోడ్పడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కొరకు శ్రమించే పోలీసులకు సేవలందించడానికి మెడికల్ డిపార్మెంట్ ముందుంటుందని పోలీసులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి పూర్తి స్థాయి సేవలను అందించగలరని అలాంటి పోలీసుల ఆరోగ్యం రక్షణకు జిల్లా పోలీసు శాఖతో కలిసి మరిన్ని హెల్త్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావు,డిఎస్పీ సత్తయ్య గౌడ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంగారెడ్డి అధ్యక్షులు కె.కిరణ్‌కుమార్ , జనరల సెక్రటరీ డా ఆనంద్, టెజరర్ డా.హరినాథ్, డాక్టర్ రాజు గౌడ్, డాక్టర్ శ్రీహరి, పోలీస్ డా.జ్యోతి ఇతర వైద్యులు అంబేద్కర్ కాలేజ్ నర్సింగ్ విద్యార్థులు జిల్లా పోలీసులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రేగోడ్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం : చక్రపాణి

ప్రజాపక్షం/రేగోడ్;మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల వెళ్లే దారిలో ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డు అధ్వానంగా మారడంతో రోడ్డు మూలమలుపులు ఉన్నందువలన సూచిక బోర్డు లేదుతరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని భావించి రేగోడ్ గ్రామానికి చెందిన యువ నాయకుడు చిన్న య్యగారి చక్రపాణి రోడ్డుకు ఇరువైపులా మొరం వేయించారు. ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు

## ఉపాధి హామీ పనులపై గ్రామసభ

ప్రజాపక్షం/నర్సాపూర్;నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉపాధి హామీ పనులపై గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు గ్రామస్తులు , ఉపాధి హామీ సిబ్బంది హాజరయ్యారు. ఈ గ్రామ సభలో 2026, 2027 ఆర్థిక సంవత్సరంగాను చేయవలసిన పనులపై చర్చించారు. పంట పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు, బర్ల షెడ్డులు, గొర్ల షెడ్లు, కట్టు కాలువల ,పంట కాలువల ,పారంపండ్, పండ్ల తోటల పెంపకం వంటి పనులు చేయవచ్చని చర్చించారు. ఈ గ్రామ సభలో ఉపాధి హామీ కూలీలు ,గ్రామ మాజీ సర్పంచ్ కరుణాకర్, టెక్నికల్ అసిస్టెంట్ మురళి, గ్రామ కార్యదర్శి మల్లేశం ,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశం, జీపిఓ హేమలత, ఏ ఎఫ్ ఓ శ్రీధర్ ,మెట్టు రఘు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పంచాయతీ కార్యదర్శి



ప్రజాపక్షం/నర్సాపూర్;నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామపంచాయతీకి, పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయత్ విభాగంలో జిల్లాస్థాయి అవార్డు దక్కింది. గురువారం ఈ అవార్డును మెదక్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా, రెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి రమేష్ అవార్డును తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమా భార్గవి ఉన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

పేదలకు అండగా నిలుస్తున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్



ప్రజాపక్షం/నిజాంపేట్;ప్రముఖ సంఘ సేవకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో నిజాంపేట మండల కేంద్రంలో పేద ప్రజల కోసం గురువారం రోజున వంజర సంఘం ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో రోగులకు ఉచితంగా బిపి షుగర్ రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి లీలా గ్రూప్స్ ఆధ్వర్యంలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయిస్తామని లీలా గ్రూప్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ మోహన్ నాయక్ రోగులకు స్వయంగా వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులకు అనుగుణంగా మందులను అందజేస్తున్నారు. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తే మట్టెలు కానీ ఆర్థిక సహాయం, చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ మండలంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తున్న మోహన్ నాయక్ సేవలను మండల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలందరికీ వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మాట బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేందర్ , మారుతి, వై వెంకటేశం, శ్యామల మహేష్ కోమాట సుధాకర్, నాగరాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు

కలెక్టర్ రాహుల్‌రాజ్



ప్రజాపక్షం/రామాయంపేట; చెరువులను ఆక్రమించినిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని మల్లెచెరువు, పాండు చెరువు. కొత్త చెరువులను పరిశీలించారు. గత కొద్ది రోజుల క్రితం వర్షాలకు దెబ్బతిన్న వాటిని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. చెరువుల్లో ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ పరిధిలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు విధుల్లో నిర్లక్ష్యం పాటిస్తే శాఖపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఆయన వెంట తహశీల్దార్ రజనికుమారి, ఆర్‌ఐ గౌస్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## బాయ్స్ హైస్కూల్ ,జూనియర్ కళాశాలకు పెండింగ్ పనులు పరిశీలన



ప్రజాపక్షం/సంగారెడ్డి :ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్ ,జూనియర్ కళాశాలకు సంబంధించిన పెండింగ్ పనులను టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి గురువారం పరిశీలించారు. హైస్కూల్ కళాశాల మధ్య కంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 50 లక్షలు, కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం 50 లక్షలు , హైస్కూల్ కళాశాల గ్రౌండ్‌లో గ్రావెల్ కోసం రూ. 20 లక్షలు ,హై స్కూల్ ,జూనియర్ కళాశాల లో పెండింగ్ పనుల కోసం మొత్తం 1 కోటి 30 లక్షల రూపాయాల కొరకు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఆరు నెలల కిందట బాయ్స్ హైస్కూల్ ,జూనియర్ కళాశాల ను వేరు చేస్తూ ప్రహరి గోడ నిర్మించాలనే ప్రతిపాదన వచ్చిందని ఎందుకు ఇప్పటి వరకు పూర్తి కాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. బడ్జెట్ లేకపోవడంతో పనులు జరగలేదని అధికారులు సమాధానమిచ్చారు. ప్రహరీ గోడ నిర్మాణం ఇతర పనుల కోసం రూ. 50 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపిన అధికారులు 50 లక్షల నిధుల కోసం కలెక్టర్ కు టీజీఐఐసి చైర్ పర్సన్ లెటర్ హెడ్ పై వినతి పత్రం ఇవ్వాలని సూచిచారు. జూనియర్ కళాశాల లో సెకండ్ ఫ్లోర్‌లో అదనపు తరగతి గదుల ఏర్పాటు ,సేఫ్టీ వాల్‌లు, సేఫ్టీగ్రిల్స్ ఏర్పాటు చేయాలని జగ్గారెడ్డిని కోరారు. అదనపు తరగతి గదులు,సేఫ్టీ వాల్ గ్రేట్స్ కోసం మరో రూ. 50 లక్షల నిధులకు కలెక్టర్‌కు లేఖ ఇవ్వాలని నిర్మల జగ్గారెడ్డికి సూచించారు. జూనియర్ కళాశాల లో నిరుపయోగంగా శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చివేసినందుకు కలెక్టర్‌కు సమాచారం అందించాలని సూచించారు. కూల్చివేతలకు సంబంధించినవ ప్రొసిజర్ త్వరగా పూర్తి చేసి కూల్చి వేత పనులు పూర్తి చేయాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. జూనియర్ కళాశాల హైస్కూల్ గ్రౌండ్ ప్లేగ్రౌండ్ లో వర్షం పడితే నీళ్లు నిలుస్తున్నాయని జగ్గారెడ్డి దృష్టికి విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలిపారు. గ్రావెల్ కోసం రూ.20 లక్షల ఖర్చు అవుతుందని అందుకోసం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయాలని సూచించారు. బాయ్స్ హై స్కూల్‌లో మన ఊరు మనబడి కింద నిర్మించిన రెండు అంతస్తుల బిల్డింగ్ కు కలర్లు వేయాలని జగ్గారెడికి ఉపాధ్యాయులు సూచించారు. పెయింటింగ్ కోసం రూ. 10 లక్షల రూపాయల నిధుల కోసం లేఖ ఇవ్వాలని సూచనలు చేశారు.

## పటాన్‌చెరు అభివృద్ధికి నూతన ఊపిరి

మూడు మున్సిపాలిటీలకు రూ. 45 కోట్ల నిధులు

కాట శ్రీనివాస్ గౌడ్



ప్రజాపక్షం/పటాన్‌చెరు :పటాన్‌చెరు నియోజకవర్గంలోని గుమ్మ డిదల, ఇస్నాపూర్, గడ్డపోతారం మున్సిపాలిటీలకు రూ. 15 కోట్ల చొప్పున మొత్తం 45 కోట్ల నిధులను మంజూరు చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా , కార్మిక ఉపాధి ,గనుల శాఖ మంత్రి వి వేక వెంకటస్వామి పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల తరపున హృ దయపూర్వక దన్యవాదాలను కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిధులు మున్సిపాలిటీలలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు ,పారిశుధ్య సదుపాయాలు, వీధి లైటింగ్ ,ఇతర మౌళిక వసతుల అభివృద్ధికి వినియోగించబడతాయని ఆయన పేర్కొన్నారు. పటాన్ చెరు పరిసర ప్రాంతాల ప్రజల ఎన్నేళ్ల అభివృద్ధి ఆశలను ఈ నిర్ణయం నెరవేర్చిందని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ ప్రజాహిత నిర్ణయం పటాన్‌చెరు ప్రాంతం సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తుందని కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

## దౌల్తాబాద్ నుండి హత్నూర వెళ్లే ప్రధాన రహదారి గుంతకులకు మరమ్మతులు

ప్రజాపక్షం/హత్నూర : దౌల్తాబాద్ నుండి హత్నూర వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయం అవడంతో గమనించిన స్థానిక ఎస్సై తాత్కాలికంగా రోడ్డును మరమ్మతులు చేసి గుంతలను పూడిపించారు. ఈ క్రమంలో ఎస్సై శ్రీదర్‌రెడ్డికి మండలంలోని వివిధ గ్రామాల యువత సోషల్ మీడియలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ రహదారిలో రాత్రిపూట ప్రయాణం చేయాలంటేనే వెన్నులో వణుకు పుట్టేది, రాత్రులలో ద్విచక్రవాహనంపై వెళ్లే ప్రయాణికులకు గుంతలు ఎక్కడున్నావో కనిపించేది కాదని ప్రజలు వాపోయారు. ఈ గుంతలు ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారికి ప్రాణ సంకటంగా మారిందని ద్విచక్ర వాహనాల దారులు చాలా మంది బాధపడేవారని, చుట్టు పక్కల గ్రామస్తులు తెలిపారు. గుంతలను పూడిపించిన ఎస్సై శ్రీదర్‌రెడ్డి కి యువత ,రాజకీయ నాయకులు, ప్రజలతో అభినదనలు వెల్లువెత్తుతున్నాయి.

## మంత్రి దామోదర రాజనర్సింహా సహకారంతో మరిన్ని ఇండ్లు

గ్రామకమిటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి



ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని పిల్లుట్ల గ్రామానికి జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహా సంపూర్ణ సహకారంతో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, బొమ్మిరాల శంకర్, బుర్ర మురళీ గౌడ్, పెద్దపులి సతీష్, దినేష్‌రెడ్డి, పిల్లి మధు అన్నారు. నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మండల సీనియర్ నాయకులు నవీన్‌గుప్తా సహకారంతో ప్రభుత్వం నుంచి పిల్లుట్ల గ్రామానికి చెందిన మంగలి స్వప్న, పెద్దపులి మౌనికకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్‌లను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇండ్ల లేక ఇబ్బందులు పడుతున్న వారందరికి మంత్రి దామోదర సహాయ సహకారాలతో మరో 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించేందుకు ప్రతినిత్యం కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో మెనోగారి మల్లయ్య ఇంటి నుంచి ఈరన్ ఎల్లయ్య ఇంటి వరకు ఎంతో ఇబ్బంది ఉన్న దానిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు సీసీరోడ్డు నిర్మాణానికి అతి తొందరలోనే నిధులు మంజూరు చేయించి ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా పనులను కూడా ప్రారంభిస్తామని తెలిపారు.

# రక్తహీనత, పోషణ లోపంలేని జిల్లాగా తీర్చిదిద్దాలి

### పోషణ మాసం కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి



**ప్రజాపక్షం/మెదక్** :పోషన్ అభియాన్ జాతీయ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ్ మాసం కార్యక్రమాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంపూర్ణ ఆహారం, పిల్లలు ఆడుకునే బొమ్మలు, ప్రకృతిలో దొరికే ఆకుకూరలు, పిండి పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ రాహుల్ మాట్లాడుతూ రక్తహీనత, పోషణ లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. బాల్య వివాహాలు జరిపిస్తే పెళ్లికొడుకు ,తల్లిదండ్రులు బంధుమిత్రులు అంగన్వాడి ఏఎన్ఎంల ను జైల్లో పెడ్తమన్నారు.బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుండి ప్రసవం అయిన తర్వాత వైద్య పరంగానే కాకుండా పోషణ పరంగా కూడా ప్రభుత్వం శ్రద్ద పెడుతుందన్నారు. అంగన్ వాడి సెంటర్లలో ప్రతిరోజు కోడి గుడ్లు పాలు ఇస్తున్నారని వాటి ద్వారా కడుపులో ఉన్న బిడ్డలకు పోషకాహారం అందాలని, తెల్లటి అన్నం మాత్రమే తినడం వల్ల రక్తము రాదని, ప్రతి మహిళ ప్రసవానికి బిడ్డకు బిడ్డకు కనీసం మూడు సంవత్సరముల గ్యాప్ ఉండాలన్నారు. గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రం లోని పాలు గుడ్లు ఆహారం తీసుకోవాలన్నారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, మహిళలు, కిషోర బాలికలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ధాలనే లక్ష్యంతో పోషణ మాసం నిర్వహిస్తున్నమన్నారు. ఇందులో భాగంగా ఆరోగ్యజీవనానికి కావాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తూ, మహిళలు, గర్భిణీ ల శిశువుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రక్త హీనత లేకుండా చూడడం లో మరింత దృష్టి పెట్టాలని కలెక్టర్ కోరారు. గర్భిణీ లకు ఇస్తున్న ఆహారాన్ని వారు మాత్రమే తినాలని, ఇతరులు వినియోగం చేసుకోవద్దని, నిర్ణిత గడువు లోపు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్న చిన్న పిల్లలను చూసుకోవడం లో అంగన్వాడీ టీచర్లు బాధ్యత యుతం గా ఉంటారని, అందుకు వారిని అభినందించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి హేమా భార్గవి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, అడిషనల్ డిఆర్డిఓ, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని, విజయలక్ష్మి, ఎంసిహెచ్ఓ ఎంఈలు, విజయనిర్మల, జయలక్ష్మి, జిల్లాలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, సిడిపివోలు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అమ్మ చారిటుబుల్ ట్రస్ట్ చేయూత

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూతనందించారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి ఆ కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, నిత్యావసరాలను అందజేసి ట్రస్ట్ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందజేసి ట్రస్ట్ తరుపునపూర్తిసహాయ సహకారాలు ఉంటాయన్నారు.అమ్మచారిటబుల్ట్రస్ట్బా ధ్యులు, మృతుని కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/జనగామ :** ఇటీవల షార్ట్ సర్క్యూట్ వల్ల నష్టపోయిన కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని నరసింహారావు కుమారుడు నెల్లుట్ల ప్రీతం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జనగామ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ పట్టణంలోని సంజయ్ నగర్‌లో షార్ట్ సర్క్యూట్ వల్ల నష్టపోయిన తూర్పాటి ఇసాక్ కుటుంబానికి అండగా రూ.10వేలు నెల్లుట్ల నరసింహ రావు కుమారుడు ఎన్ఆర్ఐ ప్రీతం ఆర్థిక సహాయం అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో మైపాల్, నరేష్, నరసింహులు, ఉపేందర్, రమేష్, రమేష్, పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/జనగామ :** మండలంలోని ఓబుల్ కేశవాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్ నందు కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నేడు ప్రారంభించడం జరుగుతుందని జిల్లా మార్కెటింగ్ అధికారి బిలం నరేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. రైతులందరు పత్తిని ఆరబెట్టుకుని సరైన తేమ శాతం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ సారి రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోళ్లలో స్లాట్ బుకింగ్ విధానం ప్రవేశపెట్టబడిందని కావున పత్తి రైతులందరు ఖచ్చితంగా ముందస్తుగా కపాస్ కిసాన్ యాప్ ద్వారా జిన్నింగ్ మిల్ ఎంపిక చేసుకుని ఆ తేదీ ప్రకారం పత్తిని అమ్ముకుని కనీస మద్దతు ధర రూ.8110 పొందాలన్నారు.

## విద్యార్థులకు నాట్య మయూరి, సంగీత సరస్వతి అవార్డులు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గత శనివారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో నృత్యాలయ నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఆల్ ఇండియా సంగీతం, నాట్య కళా ఉత్సవం 2025 లో భాగంగా ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, వరంగల్ కి చెందిన విద్యార్థులు విజయం సాధించారు. నాట్య విభాగంలో 26 మంది విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరచి నాట్య మయూరి అవార్డులు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అలాగే, సంగీత విభాగంలో గాత్రానికి సంబంధించిన 16 మంది విద్యార్థులు సంగీత సరస్వతి అవార్డులు స్వీకరించారు. ఈ అవార్డులను తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగుల నరసింహా రెడ్డి చేతుల మీదుగా ప్రదానం చేయబడింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరితా రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రతిభ కనబరచిన విద్యార్థులకు, అలాగే గురువులు శివ కుమార్, కామ్నా మిశ్రాలకు అభినందనలు తెలిపారు.

## అనుమతులు లేని అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎందుకు లేవు

### చూసీచూడనట్టుగా అధికారుల తీరు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని సికింద్లాపూర్ గ్రామంలోని సర్వేనంబర్ 26, 27, 32 లలో సుమారు 40 ఎకరాలలో గత ఏడాది నుంచి పాంల్యాండ్ పేరిట వందలాది చెట్లను తొలగిస్తూ సహజ సంపదను నాశనం చేస్తూ అక్రమంగా నిర్మాణాలను చేపడుతున్న గానీ అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారోనని గ్రామస్థులు మండిపడుతున్నారు. మరీముఖ్యంగా అటవీఅధికారుల అలసత్వంపై పరిసర గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. పొలాలలో ఉన్న ఒక్క చెట్టును నరికితేనే ఆగమేఘాల మీద అక్కడికి వాలిపోయే అటవి అధికారులు సికింద్లాపూర్ అక్రమ రిసార్ట్ హోటల్ నిర్మాణాల వద్దకు ఎందుకు వెళ్లడం లేదని, రియల్టర్ల అందించే మామళ్ల మత్తులో అటవీ అధికారులు ఉంటున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సికింద్లాపూర్‌లోని సదరు భూములలో ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ కంప్రెషర్లతో పెద్దపెద్ద బండరాళ్లను పేల్చేస్తుంటే మైనింగ్ అధికారుల జాడనే కనిపించడం లేదని మైనింగ్ అధికారుల జాడనే కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడైనా సరై ఏమైనా పేలుళ్లు జరపాలన్న మైనింగ్ అధికారుల అనుమతి తప్పనిసరి. కానీ ఇక్కడ రియల్ వ్యాపారులు జరుపుతున్న ఫాంల్యాండ్ వద్ద జరుపుతున్న బండరాళ్ల పేలుళ్లకు ఎలాంటి అనుమతులు లేకున్నా యదేచ్ఛగా పెద్దపెద్ద గుట్టలనే పేల్చేస్తున్న అడిగే నాథుడే కరువాయే. మైనింగ్ అధికారులకు రియల్టర్లు ఏమైనా చేతులు తడిపారా అని గ్రామస్థులు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. గత ఐదారు నెలల నుంచి సికింద్లాపూర్ గ్రామ శివారులో అక్రమంగా రిసార్ట్లు, ఫాంల్యాండ్ పేరుతో రియల్ వ్యాపారులు చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై మండల అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని అపవాదు అధికారులపై లేకపోలేదు. రాజకీయ నాయకులు మాటలకు రియల్ వ్యాపారులు అందించే ముడుపులకు అలవాటు పడ్డ మండల అధికారులు కనీసం అటు వైపు తొంగి చూడడం లేదనే అనుమానాలను సమీప రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి నిర్మాణాలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధి పరిమితులు తీసుకోవాల్సి ఉన్న అవేవి మాకెందుకులే అధికారులు అడిగినంత ఇస్తే సరిపోతుందిలే అన్నట్టుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు.

**చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం..**

**-ఎస్సై మధుకర్‌రెడ్డి.**


సికింద్లాపూర్ గ్రామ శివారులో అక్రమంగా బండరాళ్ల తొలగింపు విషయం మా దృష్టికి రాలేదు. అక్కడికి వెళ్లి దర్యాప్తు చేపడుతాం. పట్టా భూమిలో పేలుళ్లు జరిపిన మైనింగ్ అధికారుల అనుమతి ఉండాలి. అనుమతులు లేకుండా పేలుళ్లు జరిపితే మాత్రం చట్టపరమైన కఠిన చర్యలు చేపడతాం. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటివారైనా చర్యలు తప్పవు.

## ఎన్ఎస్ఎస్ అడ్వెంచర్ శిబిరానికి వలంటీర్ల ఎంపిక



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** నవంబర్ 18 నుండి 27 వరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో లోని ధర్మశాలలో నిర్వహించే జాతీయ అడ్వెంచర్ క్యాంపు కు వాలంటీర్ల ఎంపిక కాకతీయ విశ్వవిద్యాలయం లోని ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎంపిక కార్యక్రమానికి విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలకు చెందిన 150 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఎంపికలో భాగంగా శరీర దృఢత్వం పరీక్షలు, రెండు కిలోమీటర్ల రన్నింగ్ తో పాటు హిందీ, ఇంగ్లీష్ లో భాష పరిజ్ఞానం పరిశీలించి ఎంపిక చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి ఐదుగురు అమ్మాయిలు, ఐదుగురు అబ్బాయిలను ఎంపిక చేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



**ప్రజాపక్షం/రామాయంపేట;**కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండారి మహేందర్‌రెడ్డి జన్మదినం సందర్బంగా గురువారం రామాయంపేట ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మహేందర్‌రెడ్డి అభిమానులు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ లింబాద్రి చేతుల మీదుగా రోగులకు పండ్లు, బ్రెడ్‌లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవకు అంకితమైన మహేందర్‌రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఉన్నత పదవులు అదిష్టించి పేద, బడుగు, బలహీన వర్గాలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆర్ వెంకటాపూర్‌కు చెందిన ప్రవీన్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు. కాగా మహేందర్‌రెడ్డి జన్మదినం సందర్బంగా ఎమ్మెల్యే రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావుల ఆశీర్వాదం తీసుకున్నారు. నాయకులు జన్మదినం సందర్బంగా ఘనంగా సన్మానించారు.

## పత్తి క్వింటాలుకు 12 వేలు మద్దతు ధరను ప్రకటించాలి

### సిపిఐ(ఎం) మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్



**ప్రజాపక్షం/బెజ్జంకి:**పత్తి పంట క్వింటాలుకు 12 వేల రూపాయాల మద్దతు ధరను ప్రకటించాలని సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పత్తి పంట సాగు చేసిన రైతులు అధిక వర్షాలు కురువడంతో తీవ్ర పంట నష్టం వాటిల్లిందని ఎకరాకి 15 క్వింటాళ్లు రావలసిన పంట దిగుబడి ఈ సారి కనీసం ఆరు నుండి ఏడు క్వింటాళ్లు కూడా రాని పరిస్థితి నెలకొందని వేదన వ్యక్తం చేశారు.పత్తి పంటకు పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సిసిఐ ద్వారా రైతులకు కనీసం 12 వేలు మద్దతు ధరను అందించి ఆదుకోవాలని సిపిఎం పక్షాన డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు బొమ్మిడి సాయి కృష్ణ,సంగ ఎల్లయ్య,బోనగిరి లింగం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది

### సిద్దిపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:**కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు.గురువారం పట్టణంలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది ఏండ్లు అధికారంలో ఉన్న కేసిఆర్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎన్ని నెరవేర్చారో ప్రజలకు తెలుసు అని ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి,భూమి లేని నిరుపేదలకు మూడెకరాల భూమి,దళిత బంధు పథకాల హామీలను అమలు చేయడంలో అందిస్తామని విస్మరించారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కాని వారిని బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకోని కాంగ్రెస్ పార్టీని అబాసు పాలు చేస్తున్నారని అన్నారు.ఉలం బంగారం పై హరీష్ రావు మహిళల్ని ఉసిగోలపడం దారుణమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే వెనక్కి తగ్గదని ఇంకా మూడు సంత్సరాలు అధికారంలో ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతారని అన్నారు.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్,బీజేపిలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్యాదరి మధు,గయాసుద్దీన్,హర్షద్,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల రాష్ట్ర బహిరంగ సభ

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు

**ప్రజాపక్షం/జనగామ :** సిఐటియు రాష్ట్ర 4 వ మహాసభలు మహబూబాబాద్ జిల్లా గార్లలో అక్టోబర్ 24, 25 తేదీలలో గార్ల పట్టణంలో జరుగుతున్నాయని వాటిని విజయవంతం చేయాలనిసిఐటియుజిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిపి కార్మికులకు ప రి ్మనెంట్ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేసి కేటగిరి వారీ నిధులు కెటాయించాలని, వారి సమస్యలను పరిష్కార సాధనకు కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. కావున నేడు జరిగే బహిరంగసభను జయప్రదం చేయాలన్నారు.

## స్టేషన్‌ఘనపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి

**ప్రజాపక్షం/జనగామ :** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ గురువారం వెస్ట్ జోన్ పరిధిలోని ఘనపూర్ పోలీస్ స్టేషన్‌ను, ఎసిపికార్యాలయాన్ని సందర్శించారు. సిపిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా సిపిపోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతున్నాయి, ఎన్ని సెక్టార్లు ఉన్నాయి, రౌడీ షీటరు అనుమానితులు, వారి ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపిమాట్లాడుతూ ఆర్థిక నేరాలకు సంబంధించి కేసు నమోదు చేయడమే తమ బాధ్యతే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి కూడా నింధితులను గుర్తించి అరెస్టు చేయాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకై కృషి చేయాలన్నారు. నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్ అవసరమన్నారు. కమిషనర్ వెంట వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఎసిపి భీం శర్మ, ఇన్స్‌పెక్టర్ వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

## పూజా విశేషాలతో కూడిన కరపత్రం విడుదల

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ సాయిబాబా మందిరంలో ఈ కార్తీక మాస ప్రత్యేక పూజా విశేషాలతో కూడిన కరపత్రాన్ని మందిర చైర్మన్ మతుకుమల్లి హర గోపాల్ ధర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్, రాకం సదానందం లతో కలిసి గురువారం విడుదల చేసి భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ మాసం ప్రతిరోజు ఉదయం ఏడు గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్నట్లు అలాగే నవంబర్ 5 తేదీ బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మందిరంలో 216 మంది దంపతులచే సామూహిక సాయి సత్య వ్రతం సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహిస్తున్నట్లు ఈ వ్రతాలలో పాల్గొనగోరు భక్తులు తమ గోత్ర నమాలను మందిర కౌంటర్లో నమోదు చేసుకున్న వలసిందిగా కోరారు. సాయి సేవకులు మధుసూదన్, పూజారి చందు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో ఘనంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం

### జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే



**ప్రజాపక్షం/భూపాలపల్లి;**పోలీసు అమర వీరుల త్యాగ నిరీతిని స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, చట్టాన్ని గౌరవిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సైబర్ నేరాల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే విద్యార్థులకు సూచించారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా ఎస్‌పికిరణ్ ఖరే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.జిల్లాలోని 7 పాఠశాలల నుండి సుమారు 500 మంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. కిరణ్ ఖరే విద్యార్థులకు ఆయుధాలు, పోలీస్ చట్టాలు, సిసి కెమెరాల ప్రాధాన్యం, ఫింగర్ ప్రింట్ పరికరాలు, ట్రాఫిక్ సేఫ్టీ, సైబర్ భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పించి మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో ఏకే47, ఎస్‌ఎల్‌ఆర్, కార్బైన్, 9 ఎంఎం పిస్టల్, బీడీ టీమ్, క్లూస్ టీమ్, షీ టీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్, సిసి కెమెరాలు, ట్రాఫిక్ కిట్లు, స్పీడ్ లేజర్ గన్, డాగ్ స్క్వాడ్, సైబర్ క్రైమ్, డ్రగ్స్ నిరోధక పరికరాలు వంటి ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. పోలీసు అధికా రులు వారికి పోలీస్ విధులు, సైబర్ నేరాలు, గంజాయి వాడకం వల్ల కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నియమాలు, భరోసా, షీ టీమ్, సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్ విభాగం, డాగ్ స్క్వాడ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఎలా ఇవ్వాలి, విచారణ ప్రక్రియ ఎలా కొనసాగుతుందనే విషయాలను కూడా వివరించారు. కొన్ని సాంకేతిక పరికరాల వినియోగాన్ని విద్యార్థులకు ప్రాక్టికల్ డెమో రూపంలో చూపించారు.డయల్ 100 విధానం, కాల్ అందిన వెంటనే పోలీసులు ఎలా స్పందిస్తారో వివరించడంతో పాటు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు, డయల్ 100, సైబర్ నేర ఫిర్యాదు నంబర్ 1930, గంజాయి/డ్రగ్స్ ప్రమాదాలు వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, ఆర్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, అధ్యాపక బృందం, విద్యా ర్థులు పాల్గొ న్నారు.

## బిసి మండల ఐక్యవేదిక ఏర్పాటు

### అధ్యక్షుడిగా కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శిగా ఎగ్గడి అర్జున్



**ప్రజాపక్షం/మంగపేట;–** మండలంలో బిసి మండల ఐక్యవేదిక కమిటీ పురుడు పోసుకుంది. తెలంగాణ రాష్టంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు వెళ్లే సమయంలో భారత రాజ్యాంగంలో కొన్ని సమస్యలు పట్టుకొని ఇతర కులాలకు చెందిన నాయకులు కోర్టుల స్టే ద్వారా బిసికులాలకు చెందిన వారందరికీ తీవ్ర నష్టం కలిగించారు దింతో తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎన్నికలను నిలుపుదల చేసింది. బిసికులాలకు 42 శాతం రిజర్వేషన్ మన వాటా మనకు ఇవ్వమంటే బిసికులాలకు చెందిన మనందరిని రాజకీయంగా ముందుకు వెళ్లకుండా అగ్ర కులాలు నాయకులు మనల్ని అణిచివేసె ధోరణిలో ఉన్నారు. మన ఆత్మ గౌరవం కొరకు మన హక్కులను సాధించుట కొరకు జాతీయబిసి నాయకులు అర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు తెలంగాణ రాష్టంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు చెయ్యాలంటే అది ఉద్యమాలతో సాధ్యం మా వాటా మాకు దక్కాలి అని తెలంగాణ ఉద్యమం చేసినట్లుగానే బిసి 42శాతం రిజర్వేషన్ సాధించే దిశగా అడుగులు వెయ్యాలని మండలంలో 25 గ్రామ పంచాయతీ లలో సబ్బండా బిసికులాలకు చెందిన సుమారు 100 మంది తో నాయకులు ఒక్కటై గురువారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసుకొని మంగపేట మండలబిసిఐక్యవేదిక కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బిసి మండల ఐక్యవేదిక మండల అధ్యక్షులు గా కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శిగా ఎగ్గడి అర్జున్ ఎన్నుకున్నారు. కొద్దీ రోజులలో మండల పూర్తి కమిటీతో పాటు విది విధానాలు ప్రకటించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బిసి కులాల సభ్యులు గాదె శ్రీనివాస చారి, తాళ్లూరి మధుకర్, ఎంబటి నవీన్, లోడే కృష్ణ, చిలకమర్రి రాజేందర్, పోకల శ్రీకాంత్ బొల్లికొండ సాంబయ్య, లిక్కి రమేష్, ఉజ్వల చారి, నూతులకంటి రాజు, మునిగేలా నరేష్, నూతి వెంకటేశ్వర్లు, బండపెల్లి నర్సయ్య, గుండు సరోజన, రాచకొండ గణేష్, వీరవేణి రమేష్, ఉజ్వల చారి కళల రాంబాబు, తోట తిరుపతి, సాంబులు, అన్నారపు శివయ్య, కర్రీ శ్రీనివాస్, నక్క యాకయ్య, చిప్ప నరేష్ పాల్గొన్నారు.

## బాలల భద్రత, మానవ అక్రమ రవాణాపై అప్రమత్తత

### జిల్లా విద్యాశాఖ అధికారి సిద్దార్థ రెడ్డి




**ప్రజాపక్షం/ములుగు:**బాలల భద్రత, మానవ అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్దార్థ రెడ్డి అన్నారు. ములుగు జిల్లాలోని తెలంగాణ మోడల్ స్కూల్ బండారుపల్లిలో బాలల భద్రత, మానవ అక్రమ రవాణా నివారణపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని విద్యాశాఖ, సమగ్ర శిక్ష ములుగు ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రజ్వలా ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖాధికారి ఎ సిద్దార్థ రెడ్డి ప్రారంభించి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ సభలో ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ ఆధునిక డిజిటల్ యుగంలో ఉపాధ్యాయులు బాలల భద్రత, మానవ అక్రమ రవాణాపై అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరమని చెప్పారు. ఈ జ్ఞానం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో కీలకపాత్ర పోషిస్తుందని డిఈఓ సిద్దార్థ రెడ్డి పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమం సమన్వకర్త జి సాంబయ్య, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ ఈ కార్యక్రమం లక్ష్యాలను వివరించి, బాలల రక్షణ రంగంలో ప్రాజ్వలా ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో బాలల భద్రత, చట్టపరమైన అంశాలు, ఆన్‌లైన్ భద్రత, పాఠశాలల్లో సురక్షిత వాతావరణం సృష్టించడం వంటి అంశాలపై నిపుణులు చర్చించడం జరిగింది. ప్రాజ్వలా ఫౌండేషన్ నిపుణులు వివిధ చర్చలు, పాత్రాభినయాలు, ఉదాహరణల ద్వారా ఉపాధ్యాయులకు అవగాహన కలిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 40 మంది హైస్కూల్ ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఈ సూర్యనారాయణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దేవకి దేవితో పాటుగా రిసోర్స్ పర్సన్‌లుగా కృష్ణ, ప్రజ్వల్ ఫౌండేషన్ ప్రతినిధులు సంజీవులు, రాము, జిల్లాలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన జీవనం కోసం క్రీడలు దోహదం

### ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ఆరోగ్యవంతమైన జీవనం కోసం కిరీడలు ఎంతో దోహదపడతాయని సింగరేణి భూపాలపల్లి ఏరియా జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక కృష్ణ కాలనీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం లో 26వ వార్షిక క్రీడ పోటీలలో భాగంగా డిపార్మెంటల్ క్రికెట్ పోటీలను ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ, క్రీడలు కేవలం ఆనందం మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి, శారీరక ధృడాత్వానికి పట్టుదలకి, దారితీసే మంచి మార్గం, ఈ క్రీడల ప్రాముఖ్యతను మన స్పూర్తిగా గ్రహించి, పిల్లల నుండి పెద్దల వరకు అందరం క్రీడలను భాగస్వామ్యం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలన్నారు. క్రీడలు మన దేశ ఐక్యతను, సామాజిక సాంస్కృతిక విలువలను కూడా పెంపొందిస్తాయని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ క్రీడా స్పూర్తితో ప్రయాణం సాగిస్తూ తమ శారీరక, మానసిక శక్తిని, పెంపో డిచుకోవాలన్నారు సందర్భంగా నిర్వహించబడుతున్న సింగరేణి సంస్థ క్రీడల ప్రోత్సాహానికి, యువ ఉద్యోగులలో ప్రతిభను వెలికి తీసి కోల్ ఇండియా స్థాయిలో రాణించాలనే ఉద్దేశంతో క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుండు, రాజు క్రీడల గౌరవ కార్యదర్శి పి.శ్రావణ్ కుమార్, క్రికెట్ కెప్టెన్ జి.నాగేశ్వర్ రావు, సీనియర్ క్రీడకారులుచింతల ప్రసాద్, కోటకొండ దేవేందర్, చిలుమల శ్రీనివాస్, తదితర క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతు బజార్‌ను సందర్శించిన గ్రీన్‌వుడ్ హై స్కూల్ విద్యార్థులు




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఎన్ఈపి 2020 అనుభవాత్మక విద్యా కార్యక్రమంలో భాగంగా వరంగల్ హంటర్ రోడ్ గ్రీన్‌వుడ్ హై స్కూల్ విద్యార్థులు శుక్రవారం హనుమకొండ రైతు బజార్ ను సందర్శించారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులు మార్కెట్ వ్యవస్థ, రైతుల కృషి, పంటల విక్రయ విధానం వంటి అంశాలను తెలుసుకున్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు వినియోగదారులలో ప్లాస్టిక్ వాడకాన్ని నిరుత్సాహపరుస్తూ, పునర్వినియోగ బ్యాగ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వివిధ నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం కల్పించారు.అదేవిధంగా విద్యార్థులు వివిధ కూరగాయల పేర్లు, వాటి ఆహారంలో ప్రాధాన్యత గురించి కూడా నేర్చుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ చైతన్యం, అనుభవాత్మక విద్యా విలువలు పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ వారు విద్యార్థుల చురుకైన భాగస్వామ్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి డైరెక్టర్లు భరద్వాజ్ నాయుడు, జిఎం ప్రభు కుమార్, ప్రిన్సిపాల్ మంజులాదేవి, కోఆర్డినేటర్ రాజేశ్వరి ప్రోత్సాహం అందించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ నేతృత్వం వహించగా, 2వ తరగతి ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కొండెక్కిన ఇటుక ధర

**ప్రజాపక్షం/ములుగు;**ములుగు జిల్లాలో ఇటుక బట్టీల యజమానులు కొండెక్కి ఇష్టమైన రేటుకు అమ్ముతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఇటుకలకై ఇటుకబట్టీలను ఆశ్రయిస్తే లబ్దిదారుల ఇళ్లు గుల్ల చేసుకోవాల్సి వస్తుందని, ఇంటి నిర్మాణం జీవితంలో ఒకసారే చేయాల్సి ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఎర్ర ఇటుకకై ఇటుక బట్టీలను ఆశ్రయిస్తే ధర చూస్తే లబ్దిదారులకు దిమ్మ తిరుగుతుంది. ఒక ట్రాక్టర్‌లో 2వేల ఇటుక వస్తుండగా దారి ధర రూ.20వేల నుండి 25వేల వరకు ధర ఉంటుంది. సామాన్యుడు ఎర్ర ఇటుకతో ఇళ్లు కట్టాలంటేనే అటువైపు చూడలేకపోతున్నాడు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇటుకబట్టీల యజమానులతో మాట్లాడి తక్కువ ధరకు ఇటుకను ఇస్తేనే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మేలు జరుగుతుందని వారు వాపోతున్నారు.

## సూర్య వంశికి ఎమ్మెల్యే పరామర్శ



ప్రజాపక్షం/గూడూరు;మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం వడ్డెర గూడెం గ్రామానికి చెందిన సూర శ్రీనివాస్ కుమారుడు సూర్య వంశి ఇటీవల కిడ్నిల్లో రాళ్లతో బాధపడుతూ ఆపరేషన్ జరగా విషయం తెలుసుకున్న మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ మాదవపెద్ది రమేష్‌చందర్ రెడ్డి కలిసి బుధవారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించడం జరిగింది.ఈసందర్భంగా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎద్ల నరేష్ రెడ్డి బుడిగే సతీష్ చిట్ల వెంకన్న కోమ్మాలు నాయక్ శ్రీపాల్ రెడ్డి చంటి స్వామి వీరస్వామి చంటి స్వామిరా సమల్ల యాకయ్య సంపత్ వల్లపు నాగరాజు ఓర్సు రాజేందర్ ఓర్సు భాగ్యలక్ష్మి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ సిట్టింగ్ సీటును దక్కించుకోవాలి



కెసిఆర్ పార్టీ నేతలకు దిశనిర్దేశం

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సిట్టింగ్ సీటును కైవసం చేసుకొని బిఆర్ఎస్ సత్తా చాటలని మాజీ సిఎం కె. చంద్రశేఖర్‌రావు పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ఉపఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగియడంతో గురువారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫాంహౌస్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అధ్యక్షతన పార్టీ కీలక నేతలతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని గెలుపే లక్ష్యంగా నాయకులందరు పని చేయాలని కెసిఆర్ సూచించారు. ఉపఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు ఇప్పటికే 40 మంది స్టార్ క్యాంపెయినర్లను ప్రకటించిన బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం,రోడ్డు షోలు, కార్నర్ మిటింగ్‌లతో పాటు ఆయా కుల సంఘాల నేతల ద్వారా ఓటర్లను ఆకట్టుకునేలా ప్రచారం నిర్వహించేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు. తాను కూడ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు సూత్రపాయంగా తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న మాగంటి సునీత,మాజీ ఉప ముఖ్య మంత్రి మహమూద్ అలీ,మంత్రులు తన్నీరు హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, గంగుల కమలాకర్, శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు, ఆయా కార్పొరేషన్ల మాజీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

ప్రజాపక్షం/తొర్రూరు : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవిరెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని స్నేహ నివాస ఆశ్రమంలో విద్యార్థినీలకు ఆల్ఇన్‌వన్ పుస్తకాలు, నోట్ బుక్, శానిటరీ నాప్కిన్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీదేవిరెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు సేవా తరుణి అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఆశ్రమంలో చదువుకుంటున్న చిన్నారులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై ,బెల్టులు అందజేత



ప్రజాపక్షం/నిజాంసాగర్:నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో గల అంజనాద్రి క్షేత్రం నిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు మెంగారం శ్రీనివాస్ మాగి గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 83 మంది విద్యార్థులకు శుక్రవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు టై, బెల్టులను పంపిణీ చేశారు. యువత మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశఖాధికారి తిరుపతిరెడ్డితో పాటు పీఆర్‌టీయు నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడులు హేయమైన చర్య

ప్రజాపక్షం / మంచిర్యాల : వరంగల్ జిల్లాలోని నమస్తే తెలంగాణ దిన పత్రిక కార్యాలయంపై కొంత మంది దుండగులు బుధవారం దాడి చేయడాన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం ఎదుట జర్నలిస్టులు ఐక్య సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియాపై జరిగిన దాడి రాజ్యాంగంపై జరిగిన దాడిగా పరిగణించాలి, అన్యాయాలను నిష్పక్షపాతంగా సమాజానికి అందించే నాలుగవ స్తంభంగా ఉన్న మీడియాపై కక్షసాధింపు చర్యలు దారుణం అని విమర్శించారు. ప్రశ్నించే గొంతులను అణిచివేతకు గురిచేయడం సరికాదని, దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని అన్నారు. మీడియాపై దాడులకు పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టి జర్నలిస్టుల సత్తా చాటుతామని హెచ్చరించారు. ప్రభుత్వం, పోలీసు అధికారులు పత్రికా కార్యాలయంపై దాడికి కారకులను చట్టపరంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాల నాయకులు చిట్ల రమేష్, ఉమేష్, రాజు పటేల్, రమేష్ రెడ్డి, రాజు, నరేష్ స్పెన్, రాయలింగు,



వెంకటస్వామి, అంబిలపు శ్రీనివాస్, పడాల సంతోష్, పార్వతి సురేష్, పార్వతి రాజేష్, సిద్దార్థ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం మండల అధ్యక్షుడిగా కందుల రమేష్



ప్రజాపక్షం / జన్నారం :జన్నారం మండల బిజెవైఎం నూతన అధ్యక్షులుగా కందుల రమేష్ నియమకమయ్యారు. బిజెపి పార్టీ అభివృద్ధి కొరకు, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఆయన చేస్తున్న కృషిని గుర్తించి, ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గెడం నాగేష్, నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితీష్ రాథోడ్ లు ఈ బాధ్యతలను కందుల రమేష్‌కు అప్పగించారు. కందుల రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ తన సేవలను గుర్తించి మండల స్థాయి పదవిని అప్పగించినందుకు పార్టీ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అహర్నిశలు పోరాడుతానని అన్నారు.

## అమరవీరుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తి




ప్రజాపక్షం/మందమర్రి : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) వారోత్సవాలను పురస్కరించుకుని, మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల సేవలు, త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. పట్టణం లోని ప్రభుత్వ పాఠశాల (ఫిల్లర్ బెడ్ ఏరియా) విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై పోలీసుల విధులను దగ్గర నుంచి తెలుసుకున్నారు. చట్టాన్ని గౌరవించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్సై సూచించారు. ఓపెన్ హౌస్‌లో భాగంగా విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో కీలకంగా మారిన పలు అంశాలపై పోలీసులు సమగ్ర అవగాహన కల్పించారు. సైబర్ నేరాల తీరు, మోసగాళ్ల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫిర్యాదు చేసేందుకు ఉన్న 1930 నంబరు గురించి వివరించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై హెచ్చరించి, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు, షీ టీమ్ పనితీరు గురించి కూడా వివరించారు. అలాగే, పోలీసు విభాగాలు, డయల్ 100 విధానం, సిసి కెమెరాలు, ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి సాంకేతిక పరికరాల ప్రాధాన్యాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా పరిచయం చేశారు. స్టేషన్‌లో సిబ్బంది విధులు, ఫిర్యాదు ఇచ్చే విధానం, విచారణ జరిగే పద్ధతిని వివరించారు. ఆయుధాల వినియోగాన్ని ప్రదర్శించి, విద్యార్థుల ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఎఎస్ఐ మాజీద్ ఖాన్, మిలింద్ కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.


## రియల్ ఎస్టేట్ పేరుతో ఘరానా మోసం

హనుమకొండ ఇన్ స్పెక్టర్ మచ్చ శివకుమార్

ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్: రియల్ ఎస్టేట్ పేరుతో ఘరానా మోసానికి పాల్పడిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. వివరాలకు వెళితే నిందితుడు మంచిర్యాల జిల్లా నస్పూర్ కు చెందిన రామిడి సంపత్ రెడ్డి 2021 సంవత్సరంలో తాను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నానని, తాను తక్కువ ధరకు భూములు ఇపిస్తానని బాధితులకు మాయమాటలు చెప్పి వారి వద్ద నుండి సుమారు కోటి రూపాయలు వసూలు చేసి ఎటువంటి భూములు చూపెట్టకుండా, వాయిదా వేస్తూ మోసం చేయడంతో బాధితులు ఈ సంవత్సరం జనవరి నెలలో హనుమకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని సిఐ మచ్చ శివకుమార్ తెలిపారు.ఈ క్రమంలో గత సంవత్సర కాలం నుండి నిందితుడు పరారీలో ఉండగా గురువారం హనుమకొండ బస్టాండ్ వద్ద నిందితుడిని పట్టుకొని విచారించగా అతను తాను బాధితుల నుండి తీసుకున్న కోటి రూపాయలను ఆన్లైన్ గేమ్ లకి అలవాటు పడి అందులో డబ్బులు పెట్టి పోగొట్టుకున్నాడని చెప్పినట్లు తెలిపారు. తక్షణమే అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని,నిందితుడిని రిమాండ్ కి తరలించడం జరిగిందని సిఐ తెలిపారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రాధాన్యం

సేఫ్టీ జిఎం రఘు కుమార్



ప్రజాపక్షం / కాసిపేట: రక్షణ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని బెల్లంపల్లి ప్రాంత జనరల్ మేనేజరు (సేఫ్టీ) కె. రఘు కుమార్ అధికారులకు సిబ్బందికి సూచించారు. కొత్త పనుల ప్రారంభానికి అనుమతులు లభించిన నేపథ్యంలో రక్షణ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై ఆయన గురువారం మందమర్రి ఏరియా కాసిపేట 1 వంపు సొరంగం (ఇంక్లైన్) గనిలో నూతనంగా ప్రారంభించనున్న 4 సీమ్ 13 జిల్లా పని స్థలాలను పరిశీలించి, సమీక్ష నిర్వహించారు. రఘు కుమార్ మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తి సంస్థకు అత్యంత ప్రాధాన్యం అన్నారు. నూతనంగా ఏర్పాటైన 4ఎస్ 13 ప్యానెల్ వద్ద రక్షణ పరికరాల వినియోగం, పనితీరును పరిశీలించి ఉద్యోగులతో మాట్లాడారు. ప్రమాదాలను నివారించడానికి విలువైన సూచనలు చేశారు. అలాగే ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు, బ్లాస్టర్ పనితీరును కూడా తనిఖీ చేసి అవసరమైన మార్గదర్శకాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా రక్షణాధికారి భూశంకరయ్య, మేనేజరు డి. సతీష్, గని రక్షణాధికారి నిఖిల్ అయ్యర్, సర్వేయర్ ప్రభాకర్ పాల్గొన్నారు.